TELUGU NEWS TIMES

# తెలుగు న్యూస్ టైమ్స్

జాతీయ దిన పత్రిక

J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony,
Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

సంపుటి : 3 | సంచిక : 228 | శనివారం 7 డిసెంబరు 2024 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper






# కావేరి ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్సలు

**విల్లివాకం న్యూస్:** చెన్నై, కావేరి హాస్పిటల్ మైలాడుదురైకి చెందిన 76 ఏళ్ల రోగికి ఏక కాలంలో రెండు శస్త్ర చికిత్సలు నిర్వహించడం ద్వారా మరో మైలురాయిని సాధించింది. వృత్తి రీత్యా రైతు అయిన షణ్ముగం 2013లో బయోప్రోస్థెటిక్ వాల్వ్‌తో మిట్రల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ చేయించు కున్నారు. మరియు ఇటీవలి ఎకో ఆ ప్రొస్థెసిస్ యొక్క క్షీణతను నిర్ధారించింది, దీనితో పాటు కుడివైపున చాలా ఎక్కువ గుండె పీడనం (తీవ్రమైన ఊపిరితిత్తుల రక్తపోటు) నిషిద్ధంగా ఎక్కువ ప్రమాదం ఉంది, అందువల్ల అతను ఎలెక్టివ్ నాన్-సర్జికల్ ట్రాన్స్‌కాథెటర్ మిట్రల్ వివి రీప్లేస్‌మెంట్ కోసం వైద్యులు సలహా ఇచ్చారు. ఇలా ఉండగా, నవంబర్ చివరలో అతను ఇంట్లో పడిపోయి నప్పుడు అతని తుంటి ఎముక విరిగింది. అతని తుంటి పరిస్థితి ఆవశ్యకత మరియు అతని గుండె జబ్బు యొక్క క్లిష్టమైన స్వభావం భయంకరమైన సవాలును అందించాయి. ఇది ఒక హైబ్రిడ్ క్యాథ్ ల్యాబ్ ఆపరేటింగ్ రూమ్‌లో ఒకే సాధారణ అనస్థీషియా కింద రెండు విధానాలను చేయడానికి వైద్యులు సంకల్పించారు. మొదట ట్రాన్స్‌కాథెటర్ మిట్రల్ వాల్వ్ తర్వాత ఎడమ టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ చేయించుకున్నారు. కావేరి హాస్పిటల్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆర్ అనంతరామన్ మాట్లాడుతూ అతని గుండె స్థితిని స్థిరీకరించడంతో, ఆర్థోపెడిక్ బృందం హైబ్రిడ్ ఆపరేటింగ్ రూమ్‌లో అదే ఆపరేటింగ్ టేబుల్‌పై తుంటి మార్పిడి శస్త్రచికిత్సను సజావుగా కొనసాగించామని చెప్పారు. ఇది రోగి చురుకైన జీవనశైలిని తిరిగి ప్రారంభించేలా చేసిందన్నారు. ఇందులో కావేరి హాస్పిటల్, సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్స్ డాక్టర్ ముకుంత్ కె., కావేరి హాస్పిటల్స్ కో-ఫౌండర్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అరవిందన్ సెల్వరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోగి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# న్యూరో- ఈఎన్‌టి వెర్టిగో క్లినిక్ ప్రారంభం




**విల్లివాకం న్యూస్:** చెన్నై, గ్రీమ్స్ రోడ్‌లోని అపోలో వన్‌లో ఇంటిగ్రేటెడ్ న్యూరో-ఇఎన్‌టి వెర్టిగో మరియు బ్యాలెన్స్ డిజార్డర్స్ క్లినిక్‌ని ప్రారంభించారు. ఈ వినూత్న క్లినిక్ లో న్యూరాలజిస్టులు, ఈఎన్ టి నిపుణులు వెర్టిగో, అసమతుల్యత (ఫంక్షనల్ బ్యాలెన్స్ డిజార్డర్) మరియు పడిపోయే భయంతో వ్యవహరించే రోగులకు అధునాతన సంరక్షణను అందిస్తారు. ఈ క్లినిక్ వీడియోనిస్టాగ్మోగ్రఫీ (విఎన్ జి), వీడియో హెడ్ ఇంపల్స్ టెస్ట్ (వి హెచ్ఐటి), కెలోరిక్ టెస్టింగ్ మరియు బ్రెయిన్ ఇమేజింగ్ వంటి అత్యాధునిక డయాగ్నస్టిక్ టెక్నాలజీలను ఉపయోగించనున్నారు. అపోలో హాస్పిటల్స్ చెన్నై వెర్టిగో సమ్మిట్ 2024ని డిసెంబర్ 7 మరియు 8 తేదీలలో చెన్నైలోని తాజ్ కోరమాండల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అపోలో హాస్పిటల్స్ గ్రూప్, వైస్ చైర్మన్ ప్రీతారెడ్డి మాట్లాడుతూ, ఇంటిగ్రేటెడ్ న్యూరో- ఈఎన్‌టి వెర్టిగో అండ్ బ్యాలెన్స్ డిజార్డర్స్ క్లినిక్‌ని ప్రారంభించడం సంతోషంగా ఉందని, భారతదేశంలో తరచుగా విస్మరించబడే ఒక క్లిష్టమైన ఆరోగ్య సంరక్షణ సమస్యను పరిష్కరించడంలో ఇది ఒక ముఖ్యమైన దశ అన్నారు. దీనిని అపోలోలో ప్రారంభించడం జరిగిందని. ఇది నివారణ, ఆరోగ్య పరీక్షాల ద్వారా ముందస్తుగా గుర్తించడం మరియు జోక్యానికి వీలు కల్పిస్తుందన్నారు. ఈ పరిస్థితులు తీవ్రంగా ప్రభావితం కాకముందే వాటిని గుర్తించడంలో సహాయపడతాయన్నారు. ఇందులో అపోలో హాస్పిటల్స్, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ కె వెంకటాచలం, డాక్టర్ ఆర్ కార్తీక్ మాదేశ్, డాక్టర్ వెంకట్ కార్తికేయన్, ప్రొఫెసర్ డా. మైఖేల్ స్ట్రుప్, డా. అరుల్ సెల్వన్, డా. ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళి



**విల్లివాకం న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని యూత్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ (యెవా) ఆధ్వర్యంలో శుక్రవారం చెన్నై కన్యకాపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో ఆ సంస్థ వ్యవస్థాపకులు లింగాబత్తిన మాల్యాద్రి, హైకోర్టు న్యాయవాది ఏ రాబిన్, ఎండి అశోకన్, డిస్ట్రిక్ట్ ఫుట్ బాల్ ప్లేయర్ కేఎల్ విశ్వ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగాబత్తిన మాల్యాద్రి మాట్లాడుతూ సమాజంలో అణగారిన పేద, వెనుకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచ దేశాలలో ఏ దేశానికి లేని మహోన్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారన్నారు. అనేక కులాలు, మతాలు ఉన్నటువంటి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు.

# బడుగుల బాంధవుడు బాబాసాహెబ్ అంబేద్కర్



**విల్లివాకం న్యూస్:** చెన్నై, కొడుంగయూరు చిన్నాండిమఠం మఠంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వారికి పుష్పాంజలి సమర్పించి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారామ నగర్ తెలుగు ప్రజా సంక్షేమ సంఘం, మాజీ కార్యదర్శి యర్రభనేని పట్టాభిరామయ్య, మాజీ ఉపాధ్యక్షుడు దాసం రాజేంద్రప్రసాద్, రెప్కో బ్యాంక్ మాజీ జనరల్ మేనేజర్ వంజరపు శివయ్య పాల్గొన్నారు. వంజరపు శివయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన ఆదర్శ జీవి అంబేద్కర్ అని కొనియాడారు. యర్రభనేని పట్టాభిరామయ్య ప్రసంగిస్తూ మహోన్నతమైన మన రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ అని నొక్కి వక్కాణించారు. ఇంకా దాసం రాజేంద్రప్రసాద్ తదితరులు అంబేద్కరుని సేవలను మరువ కూడదని మాట్లాడారు. జనని ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య కార్యక్రమం అనుసంధానకర్తగా వ్యవహరించారు.



భారతరత్న అవార్డు గ్రహీత దాదాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్తింప దినోత్సవం పురస్కరించుకొని సత్యహరి గాంధీనగర్లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు వార్డ్ కార్పొరేటర్ అమలా లీగన్ అధ్యక్షత వహించగా బిఎస్ఎన్ఎల్ జై భీమ్ సేవా సంఘం డాక్టర్ ఐషర్ కధర్వల్ వీసీకే రీజనల్ కార్యదర్శి సజ్జన్ కుమార్ అంబేద్కర్ సాంఘిక సేవా సంఘం సభ్యులు కదిరి చిన్న రాఘవ దేవనేషన్ షెడ్యూల్ శాంతారామ్ శివాజీ తదితరులు ఉన్నారు ( వేలూరు)

# అనుమతి ఉంటేనే పోలవరం ప్రాజెక్టు సందర్శన



**పోలవరం :** పోలవరం ప్రాజెక్టు సందర్శన కోసం దూర ప్రాంతాల నుంచి కుటుంబంతో వస్తున్న వారికి చివరికి నిరాశే మిగులుతోంది. పోలవరం ప్రాజెక్టు మార్గంలో ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టు వద్ద అనుమతి లేని వారిని ఆపేస్తున్నారు. విషయం తెలియని వారంతా అంత దూరం వచ్చి పోలీసులను బతిమిలాడుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. అనుమతి ఉంటేనే పంపుతామని వారు చెబుతు న్నారు. ప్రభుత్వం మారినా స్థానికంగా పరిస్థితులు మారకపోవడం ఏంటని పలువురు పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# పాఠశాలల నుంచే డ్రగ్స్ వ్యతిరేక పోరాటం



**అమరావతి/బాపట్ల:** పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ కార్యక్రమంలో మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో సీఎం ముచ్చటించారు. వారి ప్రగతి నివేదికలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "పిల్లల చదువును తల్లిదండ్రులు పర్యవేక్షించాలి. వారు స్మార్ట్‌ఫోన్లకు బానిసలు కాకుండా చూసుకోవాలి. డ్రగ్స్ వ్యసనానికి విద్యార్థులు దూరంగా ఉండాలి. మానవ సంబంధాలను మాదక ద్రవ్యాలు నాశనం చేస్తాయి. రాష్ట్రంలో ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఈ రక్కసిని కర్కశంగా అణచివేస్తాం. డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాలల నుంచే ప్రారంభం కావాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. అనంతరం



- **ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థ**
- **పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి**
- **ముఖ్యమంత్రి చంద్రబాబు**
- **రాష్ట్రవ్యాప్తంగా 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీట్**

తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థుల సూచనలు, సలహాలు విన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల సహపంక్తి భోజనాలకు 23 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్.. పిల్లలతో కలిసి భోజనం చేశారు.

**కడప మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో పవన్ ముఖాముఖి**

మరోవైపు కడప మున్సిపల్ హైస్కూల్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వచ్చారు. ఆయనకు అధికారులు ఘనస్వాగతం పలికారు. విద్యార్థులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో మెగా సమావేశాలు**

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రవ్యాప్తంగా శనివారం తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. దేశంలో పెద్ద రాష్ట్రాల్లో ఈ స్థాయిలో సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. రాష్ట్రవ్యాప్తంగా 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగింది.

# నాలెడ్జ్ హబ్‌గా ఏపీ



**విశాఖపట్నం:** నాలెడ్జ్ హబ్‌గా ఏపీ తయారవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో యువత సమర్థులుగా మారుతు న్నారని తెలిపారు. విదేశాల్లోని మన దేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారేనని చెప్పారు. విశాఖపట్నంలో నిర్వహించిన డీప్‌టెక్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడ్కెనా సాంకేతికతపైనే చర్చ జరుగుతోంది. అనేక నూతన మార్పులు వస్తున్నాయి. జీవితంలో అది ఓ భాగంగా మారింది. భారత్‌లో ఆధార్ సాంకేతికత అనుసంధానంతో అన్ని వివరాలు తెలుస్తున్నాయి. 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశా. పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించాం. ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పనులు జరిగేవి. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం. ఇక నుంచి ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్య విధానంతో ముందుకెళ్తాం. డీప్ టెక్నాలజీతోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. పర్యాటక రంగంలోనూ కొత్త విధానాలు తీసుకొచ్చేలా ఆలోచనలు చేస్తున్నాం. ప్రస్తుతం డ్రోన్లు కూడా కీలకంగా మారాయి. వాటితోనూ అన్ని పనులు చేసుకునే పరిస్థితికి వచ్చాం. నదుల అనుసంధానంతో నీటి కొరత ఉండదు. ఆహార ఉత్పత్తులు, సరఫరాలో గ్లోబల్ హబ్‌గా ఏపీ మారబోతోంది. అరకు కాఫీకి అంతర్జాతీ యంగా గుర్తింపు ఉంది. రాష్ట్రానికి ఉన్న వనరు ల్లో అధిక తీరప్రాంతం ఒకటి. పెట్టుబడులతో వస్తున్న వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నాం"అని ముఖ్యమంత్రి తెలిపారు.



అంబేద్కర్ వర్తింత దినోత్సవం పురస్కరిం చుకొని వేలూరు సిగ్నల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వేలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ పిపి చంద్రప్రకాష్ అధ్యక్షతన కార్యకర్తలు అధిక సంఖ్యలో చేరుకొని పూలమాలవేసి నివాళు లర్పించారు **-వేలూరు**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అడయారు లోని అంబేద్కర్ స్మారక మండపంలో ఆయన విగ్రహానికి ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు మునిరాజ్ పండిట్, టామ్స్ పాల్ కొండయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు.. టీ నగర్ న్యూస్

# మహానటి సావిత్రి నటించిన 243 సినిమాలలో 45 సినిమాల పేర్లతో రాసిన ఆమె జీవిత కథ

సావిత్రి చిర్రావూరు అనే ఒక "పల్లెటూరు"లో 1936లో జన్మించారు. నిశ్శంకర సుభద్రమ్మ - గురవయ్యలు ఆమె "తల్లిదండ్రులు"

ఆమెను "తల్లి ప్రేమ" గా చూసుకునేవారు. ఆమెకూడా "అమ్మ మాట" జవదాటేవారు కాదు. ఆమెకు" గోరింటాకు" పెట్టుకోవటం ఎంతో ఇష్టం. "దీపావళి" పండుగంటే మరీ ఇష్టం. సినిమాలలో నటించాలని, "బ్రతుకు తెరువు" కోసం మద్రాస్ వెళ్లారు. ఆమె సినిమాలు చూచిన కొందరు, ఆమె లాంటి "ప్రియురాలు" కావాలని ఆమెవంటి "అర్ధాంగి" కావాలని ఆమె వంటి "వదిన" కావాలని వివాహిత మహిళలు సావిత్రి గారి లాగా "తోడికోడళ్లు" ఉండాల ?? నుకొనేవారు. "ఉమ్మడి కుటుంబం" వారు "కన్యాశుల్కం" ఇచ్చి అయినా సరే సావిత్రి గారి లాంటి కోడలిని తెచ్చుకోవాలని తపించేవారు. ఉన్న దానితో తృప్తి పడే ఆమె ఎప్పుడూ "అప్పుచేసి పప్పుకూడు" తినలేదు. "రంభ ఊర్వశి మేనక"లు ఆమె రూపం ముందు దిగదుడుపే... "వెలుగునీడలు" "చీకటి వెలుగులు" ఆమె ఎన్నో చూశారు. ఆమె "అమరప్రేమ" ను ఆశించి, "మొనగాళ్లకు మొనగాడు" అనుకొని జెమినీ గణేశన్ ను "ప్రేమవివాహం" చేసుకొన్నారు. "సంతానం" కోసం "పూజ"లు చేశారు. "పూజాఫలం" వల్ల ఇద్దరు "చిన్నారి పాపలు" జన్మించారు. వారిలో "మంచిని పెంచాలి" అని తాపత్రయ పడ్డారు. ఆమె ఇంట్లో ఆమెతో ఇద్దరు పిల్లలు మొత్తం "ముగ్గురే ముగ్గురు" ఉండేవారు. "దొంగరాముడు" అయినా, "బండరాముడు" అయినా ఆమె లాంటి అమ్మాయిని "అర్ధాంగి"గా చేసుకోవాలని "ఆరాధన" తో తపించే వారు. నిజ జీవితంలో ఆమెను



"నమ్మినబంటు" మోసం చేశాడు. ఆమెకు "ప్రాణమిత్రులు" ఉన్నారో లేరో గాని, "మంచి మనసులు" ఉన్న వారు మాత్రంఆమెపై "అభిమానం" చూపించారు. "ప్రేమ - పగ" ఎలాంటివో తెలుసుకున్న ఆమె గారు "పరోపకారం" కోసం ఎన్నో దానధర్మాలు చేశారు. "రూపవతి" అయిన ఆమెకు "చంద్రహారం" నగ ఎంతో ఇష్టమైనది "పులిబిడ్డ" లాగా " సిరిసంపదలు " తో తులతూగిన సావిత్రి గారు. "చివరకు మిగిలేది" ఏమి లేదని గ్రహించి "సుమంగళి"గా, "బాంధవ్యాలు" తెంచుకొని "మనుషులు మమతలు" ఎలా ఉంటాయో మనకు స్వయానా తెలిపారు. నేటి "అల్లరి పిల్లలు" సైతం ఆమెను "మాతృదేవత" గా తలచుకుంటారనటంలో ఏ మాత్రం సందేహం లేదు. మనల్ని వదిలి "మరోప్రపంచం" లోకి వెళ్ళిన "మహానటి" సావిత్రి గారి ఆత్మకు "శాంతి"ని ప్రసాదించాలని ఆమెపై "అభిమానం"తో దేవుని ప్రార్థిస్తున్నాను.



# దళితులపైనే దాడి!

- అయిదుగురు ఆలిండియా సర్వీసు అధికారులపై వేధింపులు
- వివక్ష, అవమానాలకు గురవుతున్న దళితులు
- కూటమి ప్రభుత్వంలో పెరిగిపోతున్న అరాచకత్వం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న దళిత సంఘాలు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో రోజురోజుకూ అరాచకత్వం పెరిగిపోతోంది. టీడీపీ, బీజేపీ, జనసేనలతో కూడిన అధికార కూటమి... రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్న దళిత వర్గాలను లక్ష్యంగా చేసుకుంటోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆరుగురు దళిత నేతలతోపాటు ఇదే వర్గానికి చెందిన ఐదుగురు ఆలిండియా సర్వీసు అధికారులను ప్రభుత్వం వేధిస్తోందన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల కాలంలో పలువురు సామాన్య దళితులు సైతం వివక్ష, అవమానాలకు గురవుతున్నారని దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ఈ ప్రభుత్వం ఏమాత్రమూ వెనుకాడటం లేదన్న విమర్శలు ఉన్నాయి.

**అప్పట్లో గగ్గోలు పెట్టి..** గతంలో నర్సీపట్నం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు సుధాకర్ మాస్కులు లేవంటూ అప్పట్లో బహిరంగంగానే విమర్శలు చేశారు. దీనిపై ఉన్నతాధికారులు క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. అతన్ని సస్పెండ్ చేశారు. దీనిపై టీడీపీ అగ్గిమీద గుగ్గిలమైంది. దళిత డాక్టర్‌ను సస్పెండ్ చేస్తారా? అని ప్రశ్నించారు. ఆ తర్వాత కొద్ది నెలలకు డాక్టర్ సుధాకర్ విశాఖపట్నంలో ఒక రోడ్డుపై తాగి గొడవ చేస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించారు. పోలీస్ కానిస్టేబుల్ వారించినా వినిపించుకోలేదు. దీనిపైనా అప్పటి ప్రతిపక్షం టీడీపీ రాద్ధాంతం చేసింది. వెంటనే ఆయన పేరుతో హైకోర్టులో పిల్ వేయడం, గౌరవ న్యాయ స్థానం దానిపై సీబీఐ విచారణకు ఆదేశించడం జరిగిపోయింది. కానిస్టేబుల్‌పై సీబీఐ విచారణ ఏమిటా అని అంతా నివ్వెరపోయారు. కానీ అప్పట్లో చంద్రబాబు తన న్యాయవాదుల ద్వారా అలా చేయించగలిగారని అంటారు. ఆ తర్వాత సీబీఐ ఏమి నివేదిక ఇచ్చిందో ఎవరికి తెలియదు. మరికొంత కాలానికి సుధాకర్ అనారోగ్యానికి గురై చనిపోయారు. దానికి కూడా వైఎస్సార్‌సీపీనే కారణమని టీడీపీ, ఓ వర్గం మీడియా తప్పుడు ప్రచారం చేశాయి. ఇదంతా దళితుడు అన్న పేరుతో సాగించిన కుట్రగా అర్థమైంది.

**నేడు అదే దళితులు లక్ష్యంగా..** టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ సుధాకర్ ఊసే లేదు. ఆ కుటుంబాన్ని పట్టించుకున్నట్లు కూడా వార్తలు కనిపించ లేదు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎంతమంది అదే దళితులు లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. మాజీ ఎంపీ నందిగం సురేష్‌పై హత్య కేసుతో సహా పలు కేసులు పెట్టి నెలల తరబడి జైలులో ఉంచుతున్నారు. 2014%-% 19 మధ్యకాలంలోనూ నందిగం సురేష్‌పై చంద్రబాబు ప్రభుత్వం పలు కేసులు పెట్టింది. అమరావతిలో పంటల దగ్ధమైన ఘటనలో జగన్ పేరు చెప్పాలని ఆయనపై పోలీసులు తీవ్ర ఒత్తిడి చేసి హింసించారు. ఆ విషయం తెలిసిన జగన్ తదుపరి సురేష్‌కు ఎంపీ టిక్కెట్ ఇచ్చి గెలిపించారు. మళ్లీ టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఆయన కేసులు ఎదుర్కోవలసి వస్తోంది. మాజీ మంత్రి మేరుగ నాగార్జునపై ఒక మహిళతో కేసు పెట్టించారు. ఆసక్తికరంగా ఆ మహిళ తనతో అధికార పార్టీ నేతలు కొందరు ఒత్తిడి చేసి తప్పుడు కేసు పెట్టించారని అఫిడవిట్ దాఖలు చేశారు. ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఏపీలో ఉన్న పేకాట క్లబ్‌లు నడుస్తున్న తీరును విమర్శిస్తూ మంత్రి లోకేష్‌పై ఆరోపణలు చేశారు.

నందిగామలో ఎప్పుడో చంద్రబాబు టూర్ లో జరిగిన చిన్న గొడవ మీద మాజీ ఎమ్మెల్యే జగన్మోహన్ రావు , ఎమ్మెల్సీ అరుణకుమార్ లపై కేసులు పెట్టారు. మాజీ మంత్రి విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్ పై కూడా హత్య కేసు బనాయించారని వైఎస్సార్‌సీపీ ఆరోపించింది. వీరంతా దళిత నేతలే. దళిత నాయకత్వాన్ని దెబ్బతీయడానికే టీడీపీ ఇలా చేస్తోందని వైఎస్సార్‌సీపీ విమర్శిస్తోంది. గతంలో ఒక కానిస్టేబుల్ పైనే సీబీఐ విచారణకు ఆదేశించిన న్యాయ వ్యవస్థ.. ఇంతమంది దళిత నేతల విషయాలలో కూడా న్యాయం చేయాలని, తద్వారా పౌర హక్కులను కాపాడాలని పలువురు కోరుతున్నారు. అధికార వ్యవస్థపై కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం కక్ష కట్టి పలు వేధింపులకు పాల్పడుతోంది. వీరిలో ఎక్కువమంది దళిత అధికారులు ఉండటం గమనార్హం.

**సీనియర్ అధికారులకూ వేధింపులు :** చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2014-19 మధ్య జరిగిన స్కిల్ స్కామ్‌తోసహా పలు కుంభకోణాలలో వైఎస్సార్‌సీపీ సమయంలో ఆధార సహితంగా కేసులు పెట్టడమే వారు చేసిన తప్పు. దీన్ని మనసులో ఉంచుకుని వారిలో పలువురిని వేధిస్తున్నారు. సీనియర్ ఐపిఎస్ అధికారి సునీల్ కుమార్‌ను రకరకాలుగా వేధిస్తుండగా, పాల్ రాజు, జాషువా అనే ఇద్దరు అధికారులకు పోస్టింగ్ ఇవ్వడం లేదు. మరో సీనియర్ అధికారి విజయ పాల్‌ను అరెస్టు చేసి జైలులో పెట్టారు. కుల, మత విద్వేషాలు రెచ్చగొడుతూ నిత్యం టీవీలలో మాట్లాడిన అప్పటి వైఎస్సార్‌సీపీ అసమ్మతి నేతపై కేసు పెడితే.. దానిని డైవర్ట్ చేసి, ఆయనను విచారణలో హింసించారంటూ కొత్త కేసును ముందుకు తీసుకు రావడం గమనార్హం. అలాగే ఐఆర్ఎస్ అధికారి రామకృష్ణ మార్గదర్శి కేసును విచారించి పలు అక్రమాలను వెలుగులోకి తెచ్చారు. మార్గదర్శిలో రూ. 800 కోట్ల నల్లధనం ఉందని, మార్గదర్శి చిట్స్‌లో పలు అక్రమాలు జరుగుతున్నా యని ఆధారాలు చూపుతూ ఫిర్యాదు చేయడమే ఆయన చెసిన తప్పు. ఇప్పుడు దానికి ప్రతిగా ఏదో రకంగా ఆయనను ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తున్నారు.

**సోషల్ మీడియా పోస్టుల్లోనూ దళితులే..**

సోషల్ మీడియాలో ప్రభుత్వ దౌర్జన్యాలకు గురి అవుతున్నవారిలో పలువురు దళిత కార్యకర్తలు కూడా ఉన్నారు. రాజమండ్రిలో ఒక దళిత సోషల్ మీడియా యాక్టివిస్ట్ ను స్టేషన్ కు తీసుకువెళ్లి అర్ధనగ్నంగా నిలబెట్టి అవమానించారు. ఆ విషయాన్ని అతనే మాజీ ఎంపీ భరత్ సమక్షంలో వివరించారు. జగన్ పాలన సమయంలో ఒక దళిత డాక్టర్ సస్పెన్షన్ నే అంతగా రాజకీయంగా వాడుకున్న చంద్రబాబు,పవన్ కళ్యాణ్ తదితరులు.. ఇప్పుడు ఇంతమంది దళితులపై ఈ స్థాయిలో జరుగుతున్న దాష్టికాలకు బాధ్యత వహించరా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

## ఈ శీతాకాలంలో చలి లేనట్టే..!

ఈ శీతాకాలంలో తీవ్రమైన చలి ఉండే అవకాశం లేదని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. డిసెంబర్-ఫిబ్రవరి మధ్య దేశంలోని ఉత్తర-పశ్చిమ, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లోని చాలా ప్రాంతాల్లో కోల్డ్ వేవ్స్ వీచే రోజుల సంఖ్య తక్కువగా ఉంటాయని అంచనా. వాతావరణశాఖ అంచనా మేరకు.. చాలా ప్రాంతాల్లో శీతాకాలంలో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నది. లా నినా పరిస్థితులు ఏర్పడకపోవడంతో ఈ ఏడాది శీతాకాలం సాధారణం కంటే వేడిగా ఉంటుందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. ఫసిఫిక్ మహాసముద్రం, ఎగువ వాతావరణం మధ్య పరస్పర చర్యల వల్ల లానినా పరిస్థితి ఏర్పడుతుంది. లానినా సాధారణంగా చల్లి శీతాకాలంతో సంబంధం ఉంటుంది. కానీ, ఈ ఏడాది ఈ దృగ్విషయం జరుగలేదు. లా నినా సమయంలో ట్రేడ్ విండ్స్ బలంగా మారుతాయి. దాంతో పెద్ద మొత్తంలో నీరు పశ్చిమ ఫసిఫిక్ ప్రాంతం వైపు కదులుతుంది. తూర్పు పసిఫిక్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలను చల్లబరుస్తుంది.అయితే, లా నినా పరిస్థితులు జనవరి, ఫిబ్రవరి 2025 నాటికి అభివృద్ధి చెందే అవకాశం ఉంది. కొత్త సంవత్సరం ప్రారంభం నాటికి లానినా పరిస్థితులు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా.. డిసెంబర్ మాసంలో దేశం మొత్తం సాధారణం కంటే ఎక్కువగా వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉన్నది. ఇది లాంగ్ పీరియడ్ యావరేజ్ కంటే 121శాతం ఎక్కువ. ద్వీపకల్పంలోని చాలా ప్రాంతాలు, పశ్చిమ-మధ్య భారతదేశం, తూర్పు-మధ్య భారతం, ఈశాన్య భారతంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.




# ఉపాధ్యాయుల మెగా సమావేశాలు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా శనివారం తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల మెగా సమావేశాలు ప్రారంభమ య్యాయి. 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరు కానున్నారు. కడప మున్సిపల్ హైస్కూల్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రానున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యార్హతలు గల ఉపాధ్యాయులు ఉన్నారని మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరు జిల్లా నవాబుపేటలోని బీవీఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో ఒకే రోజున, ఒకే సమయంలో 45 వేల పాఠశాలల్లో ఈ సమావేశాలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. పదో తరగతిలో గ్రేస్ మార్కులతో పాసైన తాను.. డిగ్రీ పీజీలో గోల్డ్ మెడల్ సాధించడానికి గురువులే కారణమని చెప్పారు. తరచుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో గొప్ప మార్పు వస్తుందని నారాయణ పేర్కొన్నారు.

# డిజిటల్ అక్షరాస్యత.. వెనుకబాటులో యువత!

**నిజం న్యూస్, ఢిల్లీ :** అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో దేశ యువత వెనుకబడుతోంది. డిజిటల్ అక్షరాస్యతలో 15-29 ఏళ్ల మధ్య వయస్కుల్లో కేవలం మూడింట ఒక వంతు కంటే తక్కువ మంది మాత్రమే ఇంటం ‘నెట్‌ను సమర్ధంగా శోధిస్తున్నారు. ఇందులో ఈ-మెయిల్ పంపడం, పరిశీలించడం, ఆన్‌లైన్ లావాదేవీలకే పరిమితమవుతున్నారు. ఇది గణనీయమైన డిజిటల్ వెనుకంజను సూచిస్తోందని నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ తమ సమగ్ర వార్షిక మాడ్యులర్ 2022-23 (సీఏఎంఎస్) సర్వే స్పష్టం చేసింది. ఇంటర్‌నెట్ శోధన నాణ్యమైన విద్య, విజ్ఞానాన్ని ప్రతిబింబిస్తుందని నిపుణులు సైతం అభిప్రాయ పడుతున్నారు. విద్యార్థుల స్వీయ అధ్యయనానికి ఇంటర్‌నెట్ ఎంతగానో దోహదపడు తుందని విద్యావేత్తలు చెబుతున్నారు. విద్యా వెబ్‌సైట్లు, పరిశోధన పత్రాలు, ఆన్‌లైన్ లైబ్రరీల ద్వారా ప్రపంచ సమాచారాన్ని సేకరించుకునే విధానం విద్యార్థులకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచిస్తున్నారు. సంప్రదాయ అభ్యాసానికి అనుబంధంగా ఇంటర్‌నెట్ యాక్సెస్ ఉండటంతో.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విద్యా ర్థులు, ఉపాధ్యాయులు, నిపుణుల మధ్య సహకా రాన్ని సులభతరం చేస్తోందని పేర్కొంటున్నారు. డిజిటలైజేషన్, డిజిటల్ స్కిల్స్‌లో ప్రావీణ్యం ఉన్న విద్యార్థులకు జాబ్ మార్కెట్‌లో ప్రాధాన్యం పెరుగుతోందని చెబుతున్నారు. దేశంలోని విద్యార్థుల్లో డిజిటల్ సామర్థ్యాల లేమిని సర్వే నొక్కి చెప్పింది. ఇది పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాన్ని బహిర్గతం చేసింది. పట్టణ ప్రాంతంలోని పురుషులు డిజిటల్ ప్రావీణ్యంలో అగ్రగామిగా ఉండగా, గ్రామీణ మహిళలు చాలా వెనుకంజలో ఉన్నారు. ఈ నివేదిక ప్రకారం 15-24 వయస్కుల్లో 26.8 శాతం, 15-29 వయస్కుల్లో 28.5 శాతం, 15 ఏళ్లు పైబడిన వారిలో 25 శాతం మాత్రమే ఆన్‌లైన్ లో సమాచారాన్ని సమర్థంగా శోధించగలుగుతున్నారు.

